ong-5_ong-5.qxd 4/10/2026 11:15 PM Page 1



## మీబిడ్డ ఆరోగ్యం మీచేతిలోఉంది

**- టంగుటూరు సిడిపిఓ వై అంజమ్మ**

**టంగుటూరు, ప్రభాతవార్త**




మీకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతమైన బిడ్డగా ఎదగాలన్న మీరు తీసుకునే పోషకాహారలపైనే ఆధారపడి ఉంటుందని సిడిపిఓ వై అంజమ్మ అన్నారు. టంగుటూరు ఐసిడిఎస్ పరిధిలో మండలంలోని కొణిజేడు గ్రామ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వై అంజమ్మ గర్భవతులైన మహిళలతోను, బాలింతలైన మహిళలుతో మాట్లాడుతూ మీరు సకాలంలో ఆహారం తీసుకోవాలని, ఎక్కువ శ్రమ పడకుండా విశ్రాంతి ఎక్కువ తీసుకోవాలని సూచించారు. మీ గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేలా పోషకాహారాలు, వైద్యాధికారి సూచనలతో తగు మందులు తీసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బిడ్డ యొక్క మెదడు ఎదుగుదల



గురించి, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వేసవికాలంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం బ్రమ్మయ్య, సూపర్‌వైజర్ ఆర్ సత్యవతి, అంగన్‌వాడీలు, ఆయాలు, ఆశవర్కర్‌లు, బాలింతలు పాల్గొన్నారు.

## ఉపయోగపడే ఎన్ ఆర్ జిఎస్ పనులు గుర్తించాలి

**- ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి**

**కొత్తపట్నం ఏప్రిల్ 10 ప్రభాతవార్త**



గ్రామాలలో ప్రజలకు ఉపయోగపడే ఎన్‌ఆర్జిఎస్ పనులు గుర్తించాలని ఎంపీపీ లంకపోతూ అంజిరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ డీవో శ్రీకృష్ణ సమక్షంలో ఏపీవో కొక్కిలిగడ్డ యునాగరాజు ఎన్‌ఆర్ జిఎస్ జేఈ అ ఖిల్ ఎంపీటీసీలు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ ఎన్ ఆర్ జి ఎస్ పనులను వృధా చేయకుండా గ్రామాలకు పంట పొలాలకు ప్రజలకు ఉపయోగపడే పనులు గుర్తించాలని అన్నారు. ముఖ్యంగా డొక్టర్లలో మట్టి పోసి అమ్ముకోవద్దని దొంగ మాస్టర్లు వేసి వ్యవస్థను పాడు చేయవద్దని హెచ్చరించారు. అల్లూరులో చాపాయి చక్రాయి చెరువులో పూడికతీతలు తీయాలన్నారు. అల్లూరి చెరువులో జమ్మును తొలగించి శుభ్రం చేయాలని సిబ్బందిని కోరారు. ఫాదర్ ఇరిగేషన్ ఫీల్డ్ ఛానల్ జోదు కాలువలను రిపేర్ చేసే విధంగా మట్టి పనులు చేయాలని ఆదేశించారు. ఆ విధంగా చేయడం వలన వరి పొలాలకు సరిపడ నీరు అక్కడ నిల్వ ఉంటుందని చెప్పారు రంగయ్యపాలెం దగ్గర నుండి మోటిమల వరకు పిల్లి కాలవను కూడిక మట్టిని తీయాలని కోరారు. ఆ విధంగా చేయటం వలన వరి పొలాలకు సరిపడా నీరు అక్కడ నిలువ ఉంటుందని చెప్పారు రంగయ్యపాలెం దగ్గర నుండి మోటిమల వరకు వెళ్లి కాలవను పూడిక మట్టిని తీయించాలని కోరారు. ఇంకా ఎక్కువ పనులు గుర్తించడానికి గ్రామపంచాయతీ పరిధిలో సమావేశాలు ఏర్పాటు చేసి మండల తీర్మానంలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈతముక్కల ఎంపిటిసి సభ్యుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జనరల్ సెక్రటరీ ఆళ్ల రవీంద్రారెడ్డి అల్లూరు ఎంపీటీసీ సభ్యుడు మిట్ట సాల శాంతారావు కొత్తపట్నం ఎంపీటీసీ సభ్యుడు రామలింగం వెంకట్రావు గమల్లపాలెం మాజీ సర్పంచ్ బలగాని వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన బాట విద్యా వారోత్సవాలు

**ఉలవపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



జ్ఞాన బాట విద్యా వారోత్సవాల సందర్భంగా పెద్ద పట్టపు పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్, రామాయపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. బడిబయట పిల్లలను బడిలో చేర్చాలని స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కె. సలీం భాష, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు, కె. హరిప్రసాద్, ఎ. గాబ్రియల్ డి.నీరజ,పి. శరత్,ఎస్. భాస్కర రావు,వి. మురి, జి.అశోక్, డి.బాలయ్య, ఎం.మల్లేశ్వరి, పాల్గొన్నారు.

## జిల్లాకు చెందిన న్యాయవాది హత్య

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



చిలకలూరిపేట మండలం ఎడవల్లి వద్ద ప్రకాశం జిల్లా చీమకుర్తికి చెందిన న్యాయవాది శ్రీరామ్ హరి ప్రసాద్ గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో శుక్రవారం దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు హరిప్రసాద్ ఒంగోలు కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యుడిగా కొనసాగుతున్నాడు. ఎడవల్లి వద్ద హత్యకు గురైన శ్రీరామ్ హరి ప్రసాద్ మృతదేహంపై స్కూటీని పడవేసి ఉండగా, ఆ స్కూటీని పోలీసులు తొలగించి మృతదేహాన్ని వెలికి తీశారు. స్థానిక ఎస్సై అనిల్ కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు.

## గర్భవతులకు, బాలింతలకు పోషణ పక్వాడ కార్యక్రమం

**జె.పంగులూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



మీరు కలుగన్నే బిడ్డ ఆరోగ్యవంతమైన బిడ్డగా ఎదగాలన్న మీరు తీసుకునే పోషకాహారలపైనే ఆధారపడి ఉంటుందని అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ అన్నారు. ఐసిడిఎస్ పరిధిలో పంగులూరు మండలం లోని ముప్పవరం సెదారు లో కొండమూరు 2 అంగన్వాడి సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రహంమ్ తుల్లా ఆధ్వర్యంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ పద్మజ గర్భవతు లైన మహిళలతోను, బాలింతలైన మహిళలు తో మాట్లాడుతూ మీరు సకాలంలో ఆహారం తీసుకోవాలని, ఎక్కువ శ్రమ పడకుండా విశ్రాంతి ఎక్కువ తీసుకోవాలని సూచించారు. మీ గర్భంలో ఉన్న బిడ్డ ఆరోగ్యంగా ఎదిగేలా పోషకాహారాలు, వైద్యాధికారి సూచనలతో తగు మందులు తీసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బిడ్డ యొక్క మెదడు ఎదుగుదల గురించి, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వేసవికాలంలో తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సి.హెచ్. మరియమ్మ, బాలింతలు పాల్గొన్నారు.

## నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొనున్న మంత్రి గొట్టిపాటి

**జె.పంగులూరు ఏప్రియల్ 10 ప్రభాతవార్త**



మండలంలోని కొండమూరు గ్రామంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం ఉదయం 09:45 గంటలకు పర్యటించనున్నారని చిలకలూరిపే టక్యాంపుకార్యాలయంనుంచి సమాచారాన్ని శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేయడంతో పాటు, నూతనంగా నిర్మించిన బి.టి. రోడ్డు మరియు కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొంటారు.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## రైజ్ కళాశాలలో నిర్వహించిన అంతర్ యాత్ర కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**




స్థానిక వల్లూరు సమీపంలోని రైజ్ కళాశాలలో నిర్వహించిన అంతర్ యాత్ర కార్యక్రమంలో ప్రముఖ స్పీకర్, మెంటర్, ట్రాన్స్ఫర్మేషన్ కోచ్ రజిత మైనంపల్లి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. అని కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంతరావు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియాలో మంచి గుర్తింపు పొందిన ప్రముఖ ఇన్ఫ్లూయెన్సర్ రజిత మైనంపల్లి, తన అనుభవాలు మరియు ఆలోచనల ను పంచుకుంటూ ప్రభావవంతమైన ప్రసంగం అందించారు, ఈ ప్రసంగాన్ని 1000కి పైగా విద్యార్థులు, అధ్యాపకులు హాజరై, ఆసక్తిగా వీక్షించారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ భాస్కర రావు తెలియచేసారు."అంతర్ యాత్ర"అంశము అనుగుణంగా, మనలోని ఆలోచనా విధానం, స్వీయ అవగాహన లక్ష్యసాధనలో స్పష్టత ఎంత ముఖ్యమో ఆమె తన ప్రసంగంలో వివరించారు.

# ప్రజాక్షేత్రంలో ప్రకాశం జిల్లా కలెక్టర్








*- పోతవరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం*

*- పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మీ*

*- ప్రజల వద్ద నుండి వినతి పత్రాలు స్వీకరించి, పరిష్కారం చూపారు*

**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

దర్శి మండలంలోని పోతవరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం లో భాగంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఆయనతో పాటు పాల్గొన్న దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఆర్డీవో శ్యాంసన్, దర్శి మండల తహసీల్దార్ శ్రావణ్ కుమార్, దర్శి మండల ఎంపీడీవో కల్పన, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, స్థానిక నాయకులు, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు. దర్శి మండలం పోతవరం గ్రామంలో పల్లెనిద్ర, స్థానిక సమస్యలపై గ్రామస్తులతో మాటామంతి, పలు అంశాలను స్థానికులు. కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గ్రామ సమస్యలు ఇవీ.. గ్రామంలో సీసీ రోడ్లు వేయాల్సిన అవసరం ఉంది. అలాగే దెబ్బ తిన్న పోతవరం తిమ్మాయిపాలెం రోడ్డు కు మరమ్మత్తు లు చేపట్టాలి. సైడ్ డ్రెయిన్లు నిర్మించాలి. తానంచింతల గ్రామంలో రోడ్డు ఆక్రమణ గురైంది . ఆక్రమణ తొలగించి రోడ్డు వెడల్పు చేయాల్సిన అవసరం ఉంది. గ్రామ సమీపంలో వున్న చెరువుకు దర్శి కెనాల్ నుండి నీటిని సరఫరా చేయాలి. భూ సమస్యలను పరిష్కరించి పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పించాలి. గ్రామంలోని వాటర్ ట్యాంకు ను క్లీన్ చేయాలి. ఈ నియోజక వర్గంలో నీటి సమస్య ఎక్కువగా ఉంది. నీటి సమస్య పరిష్కారానికి అధికారుల చొరవ చూపాలి. తాత్కాలికంగా మంజూరు కాబడిన సదరన్ సర్టిఫికెట్స్ స్థానంలో పర్మనెంట్ సదరన్ సర్టిఫికెట్స్ గా మంజూరు చేయాలి. మండలంలో ఎక్కువ సంఖ్యలో అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనంలో నడుస్తున్నాయి, వీటికి సొంత భవనాలు నిర్మించాలి. దేవరం గ్రామంలో చాలా సంవత్సరాలుగా సుమారు 90 మంది సన్నకారు, చిన్న కారు రైతులు ప్రభుత్వ భూమిని సాగు చేసుకోవడం జరుగుచున్నది. సాగుచేసుకుంటున్న రైతులకు గుర్తింపు కార్డు ఇప్పించాలి. దర్శి నియోజకవర్గం పరిధిలో చాలా మంది డయాలసిస్ పేషంట్స్ ఉన్నారు. వీరు చికిత్స నిమిత్తం మార్కాపురం, కనిగిరికి పోతున్నారు. దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలి. ఈ సమస్యల పరిష్కారానికి తక్షణమే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా గ్రామంలోని శివాలయంలో ప్రత్యేకంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. తొలుత కలెక్టర్ రాజాబాబుకు పోలవరం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయ సమీపంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ వైద్యురాలు, దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి గొట్టిపాటి లక్ష్మి, అద్దంకి ఆర్.డి.ఓ. జాన్సన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో నకిలీ ప్రొఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ హర్షవర్ధన్ రాజు

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



సాంకేతికత పెరుగుతున్న కొద్దీ కొత్త రకాల మోసాలు వెలుగులోకి వస్తున్నాయని, కొందరు సైబర్ నేరగాళ్లు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ అకౌంట్లకు నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి ప్రజలను మోసం చేస్తున్నారని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారు ముందుగా ఫేస్‌బుక్‌లోకి ప్రవేశించి, ప్రైవసీ సెట్టింగ్స్ లేని ఖాతాల వివరాలను సేకరించి, ఆ వ్యక్తుల పోస్టులు మరియు గుర్తింపు పరిశీలిస్తారు. అనంతరం ఆ ఖాతాల్లో ఉన్న ఫోటోలను డౌన్‌లోడ్ చేసి, వాటిని ప్రొఫైల్ ఫోటోలుగా ఉపయోగించి నకిలీ ఖాతాలు సృష్టిస్తారు. తర్వాత ఆ నకిలీ ఖాతాల ద్వారా ఫ్రెండ్స్ లిస్టులో ఉన్న వారికే మళ్లీ ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతారు. దీనివల్ల, ఎదుటి వారు అదే వ్యక్తి మరో ఖాతా తెరిచారని భావించి ఆ రిక్వెస్టులను అంగీకరిస్తున్నారని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు .తర్వాత ఆ నకిలీ ఖాతాలను వినియోగిస్తూ కొన్నాళ్లు కొత్త ఫ్రెండ్స్‌తో చాటింగ్ చేసి, అనంతరం వివిధ కారణాలు చెబుతూ తమకు అత్యవసరంగా కొంత డబ్బు కావాలని, కొన్ని గంటల్లోనే తిరిగి ఇస్తామని చెప్పి తెలిసిన వారిని ఆన్‌లైన్ చెల్లింపు యాప్‌లకు డబ్బులు పంపాలని కోరుతున్నారని తెలిపారు. ఆ సందేశాలను నమ్మి నిజంగా అవసరమై డబ్బులు అడుగుతున్నారనే భావనతో వారు చెప్పిన ఆన్‌లైన్ చెల్లింపు యాప్‌లకు డబ్బులు పంపితే, వాటిని సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్నారని, కాబట్టి ఫేక్ ప్రొఫైల్ మోసాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఫేసుబుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ అకౌంట్ ల ద్వారా డబ్బులు అడిగితే సంబంధిత వ్యక్తులకు ఫోన్ చేసి నిర్ధారించుకోవాలి లేదా పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ సైబర్ క్రైమ్ డాట్ కామ్ డాట్ ఇన్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రజలకు సూచించారు.

## ట్రాక్టర్ల వద్ద అక్రమ వసూలు నిలిపివేయాలి

**చీమకుర్తి, ఏప్రిల్ 10, (ప్రభాతవర్త)**

గ్రానైట్ రాయల్టీ వసూలు ముసుగులో ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ వాళ్ళు ట్రాక్టర్ల వద్ద వసూలు ఆపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. 500 చదరపు అడుగుల లోపు నిర్మాణాలు చేపట్టుకునేవారు క్వారీల నుంచి ట్రాక్టర్ల పై మట్టి, కంకర, సైజు రాయి, బెందడ రాయి లను నిర్మాణాలకు తోలుకెళ్తుంటారు. వీళ్ళ వద్ద నుంచి ఏఎంఆర్ సంస్థ అక్రమంగా రాయల్టీ వసూలు చేస్తుందని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాసరావు రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ కు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ట్రాక్టర్ల వద్ద ఈ సంస్థ వాళ్ళ సొంత స్కానర్ పెట్టి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న విషయాన్ని ప్రకాశం జిల్లా కలెక్టర్ గారి దృష్టికి గ్రీవెన్స్ లో తీసుకొని వెళ్లారు. సదరు విషయంపై చర్యలు తీసుకోవాలని డెప్యూటీ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజి వారిని జిల్లా కలెక్టర్ ఆదేశించిన్నారు. ఈ విషయం పై విచారణ అనంతరం 500 అడుగులలోపు గృహ నిర్మాణం చేసుకునే వారు ట్రాక్టర్లలో మట్టి, కంకర, సైజు రాళ్లు, బెందడ రాళ్లు తోలుకుంటే ఎలాంటి రుసుము వసూలు చేయకూడదు అని తిలీళి ఇండియా లిమిటెడ్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనివలన సమాన్య ప్రజలకు ట్రాక్టర్లలో రాళ్లు. కంకర. బెందడు రాళ్లు తోలుకుంటూ జీవనం సాగిస్తున్న కూలీలకు కొంత మేర ఊరట కలిగింది.

## భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ రాజాబాబు

**ఉలవపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



రామయపట్నం పోర్టు అనుసంధానంగా ఏర్పాటు కానున్న పరిశ్రమలకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శుక్రవారం ఉలవపాడు తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, కందుకూరు డివిజన్ పరిధిలో రామయపట్నం పోర్టు అనుసంధానంగా బిపిసిఎల్, ఇండోసోల్, జిందాల్ వంటి మేజర్ పరిశ్రమలు ఏర్పాటు కానున్న నేపథ్యంలో, అందులో భాగంగానే ఇండోసోల్ పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి ఉలవపాడు మండలం, కరేడు గ్రామంలో భూ సేకరణ ప్రక్రియ మొదలు పెట్టడం జరిగిందన్నారు. భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తీ చేయాలని భూసేకరణ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా నిర్దిష్ట గడువులోపు పూర్తీ చేసేలా సంబంధిత అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మండలంలో రెవెన్యూ సమస్యలు, గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరిస్తున్న తీరు ను సమీక్షించడం జరిగిందని తెలిపారు. రెవిన్యూ సమస్యలను పరిష్కరించడంతోపాటు అర్జీదారులు పదేపదే తిప్పించుకోకుండా పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారుల కు సూచించారు. అవసరమైతే అర్జీ దారివద్దకు వెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి రామయపట్నం పోర్టు భూసేకరణ ఎస్డిసి లు నాగిరెడ్డి, నాసరయ్య, తహసిల్దార్ రవి శంకర్, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు, రేపు ఎంపీ మాగుంట పర్యటన వివరాలు

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఈనెల 11,12వ తేదీల్లో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను ఎంపీ కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ ఉదయం8గంటలకు ఒంగోలులో ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 4గంటలకు మార్కాపురంలో శ్రీ చెన్నకేశవస్వామి వారి ర థోత్సవంలో పాల్గొంటారు. 7గంటలకు ఒంగోలులోని స్థానిక కార్యక్రమంలో పాల్గొంటారు. 7.30గంటలకు ఒంగోలులో ఎంపీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 12వ తేదీ ఉదయం 9గంటలకు కనిగిరిలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి పున:ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొంటారు. 11గంటలకు ఒంగోలు కేశవరాజుకుంటలోని చెన్నకేశవస్మాఇ కాలనీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటలకు ఒంగోలులోని స్థానిక కార్యక్రమాలలో

# శుద్ధ జలకేంద్రాల పేరిట వాటర్‌ప్లాంట్ల నిర్వాహకుల దోపిడి

**- బిఐఎస్ ప్రమాణాలు గాలికి వదిలేసి అక్రమ నీటి వ్యాపారం**

**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త**

ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శుద్ధ జల కేంద్రాలు పుట్టగొడుగుల్లా ఉన్నాయి. మంచినీటి వ్యాపారం చేయాలంటే భారతీయ ప్రమాణాల బ్యూరో (బీఐఎస్) లైసెన్స్ తీసుకోవాలి. ఇవేమి పట్టకుండానే మినరల్ వాటర్ పేరుతో నీటి వ్యాపారం జోరుగా కొనసాగుతోంది. శుచి.. శుభ్రత లేకుండా చిన్న గల్లీల్లో వాటర్ ప్లాంట్లు పెట్టి రూ.20 లీటర్ల క్యాన్ రూ.10 నుంచి 20 వరకు విక్రయిస్తున్నారు. తద్వారా రోజు వారీగా రూ. లక్షల్లో వ్యాపారం చేస్తున్నారు. ఒంగోలు నగరంతోపాటు మార్కాపురం, కందుకూరు, అద్దంకి, గిద్దలూరు, చీమకుర్తి, కనిగిరి, పొదిలి, దర్శి పట్టణ ప్రాంతాల్లో వీధికొక శుద్ధ జలకేంద్రం నిర్వహిస్తున్నారు. వీటికి అనుమతులు ఉండవు..నిబంధనలతో పని లేదు. ఆర్వో ప్లాంట్ల నిర్వాహకులు బీఐఎస్ ప్రమాణాల మేరకు నిర్వహించాలి. అక్రమ నీటి వ్యాపారం దండా కొనసాగుతున్నా అధికార యంత్రాంగం కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి.జిల్లా వ్యాప్తంగా పురపాలక, పంచాయతీల్లో రక్షిత తాగునీటి పథకాల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నా.. వాటిని వాడుక అవసరాల కోసమే ఉపయోగిస్తున్నారు. ప్రజలు తాగునీటి అవసరాల నిమిత్తం శుద్ధ జలకేంద్రాల నీటికే ఆసక్తి చూపుతున్నారు. ఇదే ఆసరాగా ప్లాంట్ల నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో 20 లీటర్ల డబ్బాలను ఆటోల ద్వారా రూ.30 చొప్పున ఇంటికే సరపరా చేస్తున్నారు.అదే ప్లాంటుకెళ్లి తెచ్చుకుంటే రూ.10 తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.10కు సరఫరా జరుగుతోంది.డబ్బాల్లో నీటిని నింపిన సమయంలో వాటిపై కచ్చితంగా తేదీలు ముద్రించాలి. ఇవేమి పాటించకుండానే సరఫరా చేస్తున్నారు. నీటి డబ్బాలను శుభ్రం చేయడంతోపాబు స్టెరిలైజ్




చేయాలి. రివర్స్ ఆస్మాసిస్ వ్యవస్థ ద్వారా నీటిలోని బ్యాక్టీరియాను నిర్మూలించాల్సి ఉంది. ఈ విధానం ఎక్కడా అమలు కావడం లేదు. ప్రతి 10 వేల లీటర్ల నీటికి ఓసారి ఫిల్టర్ మార్చాల్సి ఉన్నా ఒకే ఫిల్టర్పై లక్షల లీటర్ల నీటిని తోడేస్తున్నారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల వ్యాప్తంగా సుమారు 4.వేల శుద్ధ జలకేంద్రాలు నిర్వహిస్తున్నారు. అందులో కనీసం 10 ప్లాంట్లకు కూడా అనుమతులు లేవు. కేంద్రాలనిర్వాహకులు అదికార, రాజకీయ పలుకుబడి ఉపయోగించి ఏడాది పొడువునా నీటి వ్యాపారం చేస్తున్నారు. నాణ్యత లేని జలంపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు అందినా, నిబంధనలు పాటిస్తున్నారా లేదా? అన్నదానిపై తనిఖీలు చేస్తున్న దాఖలాల్లేవు. గతేడాది కలెక్టర్ రాజాబాబు ఆదేశాల మేరకు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు ప్రభుత్వానికి చెందిన వాటితోపాటు ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల నుంచి నీటి నమూనాలు సేకరించి వాటిని పరీక్షించారు. కొన్ని శుద్ధ జలకేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలేవని నిర్ధారించారు. వీటిపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. వేసవిలో నీటి వ్యాపారం రెట్టింపుగా కొనసాగుతోంది. ప్రమాణాల్లోని కలుషిత నీటిని తాగడం కారణంగా రోగాలు కొని తెచ్చుకున్నట్లే ఈ మేరకు అనుమతి లేని ఆర్వో ప్లాంట్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి

## - తహసీల్దార్ రవి నాయక్



**బల్లికురవ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీ సర్వే 2.0 సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎం.రవి నాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని కొణిదెన గ్రామంలో జరిగిన రీ సర్వే అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15నుండి కొనిదెన గ్రామ పరిధిలో రీ సర్వే ప్రారంభమవుతుందన్నారు. భూముల రీ సర్వేలో ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని, జీవో నెంబర్ 13 ప్రకారం, రైతుల భాగస్వామ్యంతోనే రీ సర్వే పూర్తి చేసి, రికార్డు నమోదు చేసి, పాసు పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నూతన విధానాల వల్ల రీ సర్వే మరింత పారదర్శకంగా కొనసాగుతుందని ఆయన వివరించారు.సర్వే జరిగే సమయంలో సమాచారం అందుకున్న రైతులు అధికార యంత్రాంగానికి అందుబాటులో ఉండి,తమ వంతు సహకారం అందజేయాలన్నారు. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో భూముల రీ సర్వే పూర్తవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రహర్ష, స్థానిక కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# పొందూరులోని చెరువులు అభివృద్ధి చేయుటకు

## అంచనాలు సిద్ధం చేస్తున్న అధికారులు



**టంగుటూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
పొందూరులోని చెరువులు అభివృద్ధి చేయుటకు అధికారులు అంచనాలు సిద్ధం చేస్తున్నారు. ఊరచెరువు రివిట్‌మెంట్, ఫెన్సింగ్,పూర్తి చేసి వాకింగ్ ట్రాక్‌ఏర్పాటు, వేజండ్ల వారిచెరువు రివిట్‌మెంట్,పెన్సింగ్, పాపినేనివారిచెరువు రివిట్‌మెంట్, పెన్సింగ్, మాదిగకుంట రివిట్ మెంట్, పెన్సింగ్, గ్రామంలోని చిన్న కుంటలు అన్నింటికి రివిట్ మెంట్‌కు అంచనాలు వేసి మంత్రి డాక్టర్ స్వామి ద్వారా నిధులు మంజూరుకు కృషి చేసి ఈ వేసవిలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, పార్టీ అధ్యక్షులు ఆనంద్, మాజీ ఎంపీటీసీ బలరాం, సొసైటీ డైరెక్టర్ బొల్లినేని మధు, తెలుగు యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు అయ్యాక పార్టీలోని బాధ్యులతో చర్చించి పనులు ప్రారంభించడం జరుగుతుంది.

# నేడు లింగసముద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**లింగసముద్రం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
లింగసముద్రం మండలం కేంద్రం 33కేవీ లైన్ మెయింటెనెన్స్ వర్క్ అండ్ సబ్ స్టేషన్‌లో కొత్త 33కేవీ సిటీ వర్క్ వలన నేడు 11-04-2026 ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు కరెంట్ నిలిపివేయబడునని, కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని విద్యుత్ ఏఈ షేక్ ఫిరోజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# 12న తిమ్మారెడ్డిపాలెం ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష



**లింగసముద్రమ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
లింగసముద్రం మండలంలోని తిమ్మారెడ్డిపాలెం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి(2026-27) ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 12వ తేదీ ఆదివారం ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ హాష్టర్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు గంట ముందు పరీక్ష కేంద్రానికి విచ్చేసి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. పరీక్ష రోజున బ్లాక్ పెన్, ప్యాడ్ తీసుకుని హాజరు కావాలని తెలిపారు.

# పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ద్వారా అవగాహన



**గిద్దలూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
ఈరోజు గిద్దలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నల్లబండ బజారు రైల్వే కాలనీ అంగన్వాడి సెంటర్ పరిధిలో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మహిత అధ్యక్షతన శుక్రవారం బాలింతలు, గర్భవతులకు పలుఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకి బాలింతలకి అలాగే సున్నా నుండి రెండు సంవత్సరంల పిల్లలు రెండు నుండి ఆరు సంవత్సరముల పిల్లలకి వారి పోషణ, వారి ఆరోగ్యం పట్ల వారి ఆహారం పట్ల తల్లిదండ్రులు భాద్యత వహించాలని తెలియజేశారు. అలాగే జంక్ ఫుడ్ నివారణ, మెదడు అభివృద్ధికి ప్రారంభ దశ, ప్రేరణ స్క్రీన్ సమయాన్ని తగ్గించడం ఆట ఆధారిత విద్య, పిల్లల మెదడు గర్భవతిగా ఉన్నప్పటి నుంచి సున్నా నుంచి రెండు సంవత్సరాల లోపు 80% మెదడు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అలాగే పిల్లల యొక్క తండ్రుల చేత వారి పిల్లలకి ఆహారం వండే విధానంలో భాగంగా వారితో తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి జ్యోతి, కౌన్సిలర్ రాఘవేంద్ర, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 25న ఎయిడెడ్ ఉపాధ్యాయుల నిరాహార దీక్ష

**సింగరాయకొండ, ఏప్రిల్ 10,ప్రభాతవార్త**
జిల్లాలో ఎయిడెడ్ పాఠశాలల సమస్యలను పరిష్కరించకపోతే ఈ నెల 25న డీఈఓ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపడతామని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్షులు కె. వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు.జిల్లాలో 134 ఎయిడెడ్ పాఠశాలల్లో 588 మంది ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. 12 పాఠశాలల్లో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులు లేక 40 మంది ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు పంపించబడగా, మరికొందరు ఖాళీగా ఉన్నారని పేర్కొన్నారు.జీవో నెం.1 ప్రకారం 165 మంది ఉపాధ్యాయులు సర్‌ప్లస్‌గా గుర్తించబడ్డారని తెలిపారు. జిల్లాలో 40 ఎయిడెడ్ పాఠశాలలు ఒక్క ఉపాధ్యాయుడితోనే నడుస్తున్నాయని, ఆ ఉపాధ్యాయుడు సెలవు తీసుకుంటే పాఠశాలలు మూతపడే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సర్ ప్లస్ ఉపాధ్యాయులకు జీవో నెం.50, 24 ప్రకారం సీనియారిటీ జాబితా తయారు చేసి కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ 25న నిరాహార దీక్ష చేపడతామని తిశిగిబి నేతలు తెలిపారు.

# బస్సు ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



**వెలిగండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సూచనల మేరకు కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఇటీవల మార్కాపురంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెలిగండ్ల మండలం మోటుపల్లి గ్రామానికి చెందిన గోబిదేశి నాగ చైత్ర కుటుంబాన్ని శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి పరామర్శించి తన తల్లిదండ్రులు గోబీదేశి బాలచంద్రుడు, మల్లీశ్వరిలకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా నాగ చైత్ర మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, మనో ధైర్యంగా ఉండాలని సూచించారు. నాగ చైత్ర పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటీసీ గుంటక తిరుపతిరెడ్డి, వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం, ఎలికా నారాయణ, గాలి తిరుపతిరెడ్డి,గాలి వెంకటేశ్వర్లు, వెంకటరమణయ్య,పొల్లా సుబ్రహ్మణ్యం, అయ్యన్నకోట రంగయ్య,గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, తాతపూడి నాని,ముక్కు కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుంటక నారాయణరెడ్డి, నాగం వెంకటయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, గుమ్మా నాగార్జున, పొదిలి గురజాల ఎడ్ల సుబ్బారావు, నాగ వెంకట పిచ్చయ్య, ముక్కు నారాయణరెడ్డి, ముక్కు బాలిరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**సింగరాయకొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని ఊళ్లపాలెం రోడ్డులో జరిగిన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని ఊళ్లపాలెం గ్రామానికి చెందిన కొత్తపాలెం వాసి మర్రి శ్రీనివాసులు (50) గురువారం సాయంత్రం తన మోటార్ సైకిల్‌పై సింగరాయకొండకు బయలుదేరాడు. మార్గమధ్యంలోని జగనన్న కాలనీ వద్దకు చేరుకున్న సమయంలో ఎదురుగా ఊళ్లపాలెం వైపు వేరుశనగ గడ్డి లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసులకు ఛాతి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానికులు ఆయనను ఒంగోలు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 11.45 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహేంద్ర తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచాలి



**సింగరాయకొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల్లో చేరికలు పెంచాలని ఎంఈఓ కత్తి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో శుక్రవారం ఒకటవ తరగతి ప్రవేశోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులను ఆహ్వానించి, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి ప్రమీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. మోహన్, ఉపాధ్యాయులు బి. పూర్ణచంద్రరావు, పోలవరపు లక్ష్మి, ఎం. ఉమామహేశ్వరి, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాచవరంలో 8 వ పోషణ పక్వాడ వేడుకలు ప్రారంభం



**సంతనూతలపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం మద్దులూరు పంచాయతీ మాచవరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నాడు ఎనిమిదవ పోషణ పక్వాడ వేడుకలు ప్రారంభమైయ్యాయి. తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని, ఆరు నెలల వరకు పుట్టిన బిడ్డకు తల్లి ముర్రిపాలు తాపించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధక టీకా అని పలువురు వెల్లడించారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సీహెచ్ చెన్నయ్య, మద్దిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో పి.ఇవాంజిలెన్, స్థానిక సూపర్‌వైజర్ కే.నాగరాజకుమారి దీనిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భవతులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేర్నమిట్టలో పోషణ పక్వాడాపై ర్యాలీ



**సంతనూతలపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట వడ్డెరపాలెం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పోషణ పక్వాడాపై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని పేర్నమిట్ట సెక్టార్ సూపర్‌వైజర్ సీహెచ్ అనురాధ పర్యవేక్షించారు. గర్భవతులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు అంగన్‌వాడీ సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. గర్భవతులు క్వాలిటీతో కూడిన పోషకాహారాన్ని తీసుకుంటే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారు. సూపర్ వైజర్ అనురాధ పేర్కొన్నారు.తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని అది వ్యాధి నిరోధక టీకా అని ఆమె వెల్లడించారు. ఈ సందర్భంగా గర్భవతులు, బాలింతలు, తల్లులకు అవగామన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.శ్యామల కుమారి, డి.కామేశ్వరి,గౌసియా,ఆర్.సుజాత,జి.సుజాత, డి.కాంచన,ఎన్.నాగేంద్రం, పి.శివపార్వతి, పి.సుజాత, జే.అనసూర్య, ఎం.జ్యోతి, ఆర్.భువనేశ్వరి, బి.రమా తదితరులు పాల్గొన్నారు.

# దర్శి డీఎస్పీగా బాలమురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

## - దొంగతనాలని కట్టడి చేస్తాం - శాంతి భద్రతలు ట్రాఫిక్‌పై దృష్టి పెడతా

## - గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తాం - దర్శి డీఎస్పీ బాలమురళీకృష్ణ వెల్లడి



**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా దర్శి డీఎస్పీగా పి.బాలమురళీకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం డీఎస్పీగా కొనసాగుతున్న లక్ష్మీనారాయణను బదిలీ అయ్యారు. డీఎస్పీల బదిలీలో భాగంగా శనివారం ఈ నియామకం చేపట్టారు.పి.బాలమురళీకృష్ణ ప్రస్తుతం వైజాగ్ క్రైమ్ బ్రాంచ్‌లో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో సీఐగా గుంటూరు, ప్రకాశం జిల్లాలో పని చేసి ఎస్సైగా దర్శిలో కూడా పని చేయడం జరిగిందని, అనుభవాన్ని సంపాదించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఆయనకు మంచి పేరు ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలపై, ట్రాఫిక్ పై దృష్టి పెడతానని దొంగతనాల్ని జరగకుండా చూస్తానని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, మహిళలపై అఘాయిత్యాలను అడ్డుకుంటామని, ఎస్సీల పట్ల ఎవరు వివక్షత చూపించకూడదని అన్నారు. ఈ సందర్భంగా సీఐలు, ఎస్సైలు.. డీఎస్పీకి అభినందనలు తెలిపారు.

# చలివేంద్రాలు ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
దర్శి పట్టణంలో శుక్రవారం దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఎండల తీవ్రత దృష్ట్యా ప్రయాణికులకు, ప్రజలకు దాహం తీర్చేందుకు పట్టణంలోని వివిధ ప్రాంతాలలో చలివేంద్రాలను దర్శి మున్సిపాలిటీ వారు-1, వాసు-1 ఏర్పాటు చేసిన చలివేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్, నీటి సంఘం డీసీ వెలుగొండారెడ్డి, బీజేపీ నాయకులు తిండి నారాయణరెడ్డి, వార్డు కౌన్సిలర్లు వీసీ రెడ్డి, నక్క రంగా, ఇత్తడి దినకర్, శోభారాణి, వెన్నపూస రామిరెడ్డి, కర్ణ శ్రీను, సానే సుబ్బయ్య, దర్శి పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనాథ్, వార్డు అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్యానికి పౌష్టికాహారం కీలకం

## - పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సందీప్



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడం అత్యంత అవసరమని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సందీప్ తెలిపారు. 8వ పోషణ్ పక్వాడా కార్యక్రమం సందర్భంగా శుక్రవారం సీడీపీవో అమీషా బేగం ఆధ్వర్యంలో హనుమంతునిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ పక్వాడపై గర్భిణీలు, బాలింతలకు నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ సందీప్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు పోషకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీలో ఇచ్చే ఆహారం ఎంతో విలువైందని తెలిపారు. చిన్నారులు జంక్ ఫుడ్, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పిల్లల ఎదుగుదలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, అంగన్‌వాడీ కార్యకర్తలు, తల్లిదండ్రులు కలిసి పిల్లల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే పిల్లల్లో జీర్ణ సమస్యలు, మలబద్దకం వంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు పీచు పదార్థాలు అధికంగా ఉన్న ఆహారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమం చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. తదుపరి సీడీపీవో అమీషా బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీలో ఇచ్చే ఆహారాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఎంతో విలువైన ఆహారానిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గౌసియాబేగం, పీఎస్ సూపర్‌వైజర్ సుబ్రహ్మణ్యం, గర్భిణీలు అంగన్‌వాడీకార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి రియాన్స్‌ని ఆశీర్వదించిన మండల టీడీపీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని లింగంగుంట్ల గ్రామంలో రక్షణాపురం టీడీపీ నాయకులు కోల క్రీస్తు రాజు కుమారుడు రియన్స్ పుట్టిన రోజు వేడుకలలో మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని చిన్నారి రియాన్స్‌ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు చీకటి వెంకట సుబ్బయ్య, లింగంగుంట్ల టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుసి కోటిరెడ్డి, బూత్ కన్వీనర్ నాగేంద్రరెడ్డి, కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు లక్కినేని అంకయ్య, కోల వెలుగొండయ్య, కోల పరదేశి, గుండ్లకుంట్ల దస్తగిరి, కొడమల నాని, బాబు, సవలం శ్రీను, గోదా అంకయ్య, బాసిరెడ్డి నాగిరెడ్డి, రాపతాటి బాలనారాయణ, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, మల్లెల తిరుపతయ్య, కోడిదెల వెంకటేశ్వర్లు, శివకుమారి పాల్గొన్నారు.

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన దర్శి డీఎస్పీ



**దర్శి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
దర్శిలోని టీడీపీ కార్యాలయం నందు దర్శి డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పి.బాలమురళీకృష్ణ దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. అదే విధంగా దొనకొండ మండలం ఎస్సైగా నూతనంగా బాద్యతలు చేపట్టిన రామకృష్ణ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. వారితో పాటు దర్శి సీఐ రామారావు, దర్శి ఎస్సై మురళి, కురిచేడు ఎస్సై శివ తదితరులు ఉన్నారు.

# జబ్బున పడుతున్న సర్వరోగ నివారిణి

## - వేసవిలో మాడిపోతున్న వేప చెట్లు





**తాళ్లూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త**
భారతీయ ఆయుర్వేద వైద్యంలో సర్వరోగ నివారిణిగా, ఔషధ వృక్షంగా భావించే వేప చెట్లు రోగాల బారిన పడి చనిపోడంపై గ్రామీణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పలు ప్రాంతాల్లో వేప చెట్లు ఎండిపోతూ కనిపిస్తున్నాయి. తొలుత వేసవి కాలం కారణంగా ఆకులు ఎండి రాలిపోయి మళ్ళీ చిగురిస్తాయని తేలికగా తీసుకున్న ప్రజల్లో రానురాను అధిక సంఖ్యలో వేప చెట్లు ఎండి చనిపోవడంతో ఆందోళన నెలకొంది. మూడేళ్ళ క్రితం 2023 ఏప్రిల్ మాసంలో కూడా ఇదే రీతిలో చెట్లు భారీ సంఖ్యలో మాడిపోయాయి. మళ్లీ ఈ ఏడాది కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. గ్రామాల్లో వేసవి తాపాన్ని తీర్చి చల్లని వాతావరణం ఇచ్చే వేప చెట్లు ఎండిపోవడంపై ఉద్యానవన, అటవీశాఖ అధికారులు అధ్యయనం చేసి అపోహలు తొలగించాలనిగ్రామీణులు కోరుతున్నారు.

# మూలపడిన చెత్త సేకరణ బుట్టలు



**తాళ్లూరు, ఏప్రిల్ 10,ప్రభాతవార్త**
గ్రామాల్లో తడి, పొడి చెత్తను సేకరించడం కోసం ప్రభుత్వం చెత్త బుట్టలను అందజేయగా అవి కాస్తా రైతుసేవా కేంద్రం మూలన పడి రైతుసేవా కేంద్రంవచ్చేవారికిదిష్టి బొమ్మలా దర్శన మిస్తున్నాయి. మండలంలోని తూర్పు గంగవరం గ్రామ రైతు సేవా కేంద్రం అడుగుపెడితే మొదట స్వాగతం పలుకుతూ ఈ చెత్త సేకరణ బుట్టలు దర్శనమిస్తున్నాయి. గ్రామాల్లో ప్రతి ఇంటికి తడి,పొడి చెత్త సేక రణ కోసం ప్రభుత్వాలు ఈ బుట్టలను పంపగా, అవి కాస్తా ప్రజలకు అందజేయకుండా అధికారులు గాలికి వదిలేశారు.చెత్త బుట్టలు లేక గ్రామస్తులు, షాపులు యజమానులు రోడ్డుపై చెత్తాచెదారం వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బుట్టలు పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం



**పొన్నలూరు ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పొన్నలూరు, జెడ్.మేకపాడు గ్రామ అంగన్వాడి కేంద్రాలలో శుక్రవారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో అంగన్వాడీ సిబ్బంది పోషణ పక్వాడ గురించి గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు.అంగన్వాడి టీచర్ వై.సత్యవతి మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవటం ద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదలకి ఉపయోగపడుతుందని,అందువల్ల మంచి అలవాట్లు, మంచి పౌష్టికాహారం, పిల్లలకి అందించాలని, చిరుధాన్యాలు, ప్రోటీన్ ఫుడ్, ఆకుకూరలు అందించాలని సూచించారు. మేకపాడు స్పెషల్ ఆఫీసర్ సతీష్ బాబు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు ఎక్కువ నీరు త్రాగాలని కొబ్బరి బోండాలు, మజ్జిగ,నిమ్మకాయ లాంటి పానీయాలు తీసుకొని వడదెబ్బ గురికాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ఎండలో వెళ్లేటప్పుడు గొడుగు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డాక్టర్ పి. సుజాత, ఐసిడిఎస్ సూపెర్వైసర్ రిరిజ్వానా, అంగన్వాడి టీచర్ మధురవాణి,అంగన్వాడి సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ నాయక్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు

## మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే

## - ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి



**ఒంగోలు ,ఏప్రిల్ 10, ప్రభాతవార్త**
ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో మహాత్మ జ్యోతిబాపూలే199 వా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాని కి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలమని అధ్యక్షత వహించారు మహాత్మ జ్యోతిరావు పూలే మొట్టమొదటి మహిళా చైతన్య మూర్తి అని వారి భార్యకు విద్య నేర్పి ఈ దేశంలోనే మొట్టమొదటి మహిళా టీచర్ గా ప్రోత్సహించిన విద్యా దాత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి డివిఆర్ మూర్తి మాట్లాడుతూ పూలే మొట్టమొదటి సాంఘిక విప్లవకారుడని ఆనాటి ఆధిపత్య కులాల వ్యతిరేకంగా విద్యావ్యాప్తికి కుల నిర్మూలనకు శూద్రులను చైతన్యపరిచిన సామాజిక సమానత్వ భావజాలాన్ని పెంపొందించారని పేర్కొన్నారు మరొక విశిష్ట అతిథి విద్యాలయ రిజిస్టర్ ప్రొఫెసర్ బి హరిబాబు మాట్లాడుతూ నాటి సాంఘిక దురాచారాలను సాంఘిక అసమానతలను నిర్మూలనకు ప్రజలను చైతన్యం చేసిన సాంఘిక సంస్కర్త అని పేర్కొన్నారు డీన్ ఆఫ్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ జి రాజమోహన్ మాట్లాడుతూ విద్యా ప్రాముఖ్యత గురించి బ్రిటిష్ వారికి హంటర్ కమిషన్ నివేదికను అందించిన విద్యాదాత అని పేర్కొన్నాడు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ జి సోమశేఖర మాట్లాడొచ్చు వితంతువుకు పుట్టిన యశ్వంతును దత్తత తీసుకొని వారసునిగా ప్రకటించిన మహోన్నతమైనటువంటి వ్యక్తి పులే అని పేర్కొన్నారు విశ్వవిద్యాలయ సి డి సి డీన్ డాక్టర్ కేబీఎన్ రాజు మాట్లాడుతూ పూలే కుల నిర్మూలనకు కుల కట్టుబాట్లకు మానవ సమతా భావాలకు నాంది పలికిన వ్యక్తి అని గులాంగిరి చెర్నాకోల మొదలగు గ్రంథాలు వ్రాసి సమాజాన్ని మేల్కొలిపిన సామాజిక చైతన్యవంతుడని పేర్కొన్నారు విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలే నా మొట్టమొదటి గురువు అని వితంతువులకు శరణాలయాలను అనాథలకు శరణాలయాలను ఏర్పాటు చేసిన సామాజిక యుగపురుషుడని సత్యశోధకు సమాజం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జ్ఞాపకులు రీసెర్చ్ స్కాలర్స్ అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయుట జరిగింది

# కందుకూరు వైద్యశాఖపనితీరుపై డీఎంహెచ్ సమీక్ష

## - విధి నిర్వహణలో చిత్తశుద్ధి అంకితభావం ఉండాలి

## - జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంకటేశ్వర్లు



**కందుకూరు ఏప్రిల్ 10,ప్రభాతవార్త**
ప్రజారోగ్యం నిమిత్తం నాణ్యతా ప్రమాణాలతోకూడిన వైద్యసేవలను ప్రజలకు అందించాలని ప్రకాశం జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా॥ పి.వెంకటేశ్వర్లు వైద్యసిబ్బందికి సూచించారు.వైద్యసేవలుతోపాటు ప్రభుత్వ పథకాల అమలులో చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేయాలని ఆయన పేర్కొన్నారు..శుకృవారం కందుకూరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక మరియు అర్బన్ ఆరోగ్య కేంద్రాల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తూర్పు వడ్డిపాలెం అర్బన్ ఆరోగ్యకేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి సిబ్బంది నిర్వహించే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వైద్యాధికార్లు నేతృత్వంలో సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలన్నారు.హౌస్‌హోల్డ్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.అర్హులైన దంపతులను గుర్తించాలన్నారు. ఆభా ఐడీలు జనరేట్ చేయాలన్నారు. గర్భవతులను రిజిస్ట్రేషన్ చేయించాలని సూచించారు. ప్రతిరోజు జరిగే ఔట్ పేషంట్లను అధిక సంఖ్యలో రాబట్టాలన్నారు.ఇందులో కనీసం 50 నుండి 60 మందికి ఈహెచ్ఆర్ నమోదు చేయాలన్నారు,ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చే నాలుగు రకాల అంశాల గురించి పేషెంట్లకు అవగాహన కల్పించాలని కోరారు.జాతీయ ఆరోగ్యసంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అర్హులకు అందించాలన్నారు. వైద్యసిబ్బంది పనితీరు ఆధారంగా త్వరలో ర్యాంకింగ్ సిస్టమ్ అమలులోకి రానుందన్నారు.

## మొబైల్ వైద్యసేవల పారదర్శకం :

104 మొబైల్ వైద్యసేవలు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా ఉండాలన్నారు.ఇందులో నిర్లక్ష్యం వహిస్తే చట్టపర చర్యలు ఉంటాయని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు తెలిపారు.నిర్దేశిత ప్రాంతాలలో నిర్ణీత సిబ్బంది ఉదయం 9:30గం॥లుకు విధుల్లో ఉండాలన్నారు.జియో లోకేషన్ ఫోటో షేర్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మరియు స్కూళ్లలో బాలబాలికలందరికీ వైద్య పరీక్షలు తప్పనిసరిగా పూర్తి చేయాలని ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ వి.శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ఉపజిల్లా వైద్యఅధికారిణి డా॥ఊర్మిళాదేవి,జిల్లా అధికారులు డా॥ నబి, యం.వి.ప్రసాద్‌బాబు,శ్రీనివాస్,కేవి సుబ్బలక్ష్మి,డిపిఓ టి.శ్రీధర్, డా॥ పి.రమేష్‌తోపాటు స్థానిక వైద్యాధికారులు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# శనగ సంక్షోభం ప్రభావం

## - జిల్లాలో మెరిసింది కనిగిరి ఏఎంసీ ఒక్కటే..!




**కనిగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీలు) ఆదాయం ఈ ఏడాది గణనీయంగా తగ్గింది. శనగ పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, విదేశీ మార్కెట్లలో ఒడిదుడుకులు ఏర్పడడం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలు, రవాణా కార్యకలాపాలు మందగించాయి. దీంతో మార్కెట్ ఫీజుల వసూళ్ల తగ్గుముఖం పట్టాయి. జిల్లాలో మొత్తం ఆరు ఏఎంసీలు ఉన్నప్పటికి, ఈ ఏడాది ఫీజు వసూళ్ల లక్ష్యాన్ని సాధించగలిగింది. ఒక్క కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాత్రమే కావడం గమనార్హం. గత రెండేళ్లలో శనగ పంటకు మంచి డిమాండ్ ఉండడంతో అన్ని కమిటీలు లక్ష్యానికి మించి ఆదాయం సాధించగా, ఈసారి పరిస్థితి భిన్నంగా మారింది. గతంలో పండించిన పంటలకు సరైన ధరలు రాక రైతులు వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను గోదాంలలో నిల్వ చేసుకోవాల్సి వచ్చింది. అమెరికా వంటి దేశాలు ఎగుమతులపై సుంకాలు పెంచడం కూడా మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. ఈ పరిణామాలతో మార్కెట్ కార్యకలాపాలు మందగించి, ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఆదాయం తగ్గింది. మార్కెట్ ఫీజులు పూర్తి స్థాయిలో వసూలైతే అందులో 20శాతం అభివృద్ధి పనులకు కేటాయించే అవకాశం ఉంది. అయితే ఆదాయం తగ్గిపోవడంతో అభివృద్ధి పనులపై కూడా ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ లక్ష్యాన్ని సాధించడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ ఏడాది కనిగిరి ఏఎంసీకి రూ.1.29 కోట్ల ఫీజు వసూళ్ల లక్ష్యం నిర్దేశించగా, రూ.1.32 కోట్ల వసూళ్ల సాధించి లక్ష్యాన్ని మించి రికార్డు సృష్టించింది. దీంతో మార్కాపురం జిల్లాలో కనిగిరి ఏఎంసీ ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సెక్రటరీ రవి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్యాలను సాధించిన ఉద్యోగులు, సిబ్బందిని ఘనంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రవిచంద్రతో పాటు ఏఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి మహోత్సవంలో సేవా స్ఫూర్తి

### - భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ





**కనిగిరి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి పునఃప్రతిష్ఠలో భాగంగా అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా సాగింది. శుక్రవారం నిర్వహించిన శ్రీ వాసవి అమ్మవారి బ్రహ్మోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణం, విగ్రహాలకు బ్రహ్మోత్సవం, యంత్రాలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, సప్తశతి పారాయణం, హోమాలు తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహోత్సవానికి భారీగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బికే టర్బో టిఎంటీ కంపెనీ తరపున గోనుగుంట పవన్ కుమార్ సేవా భావంతో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఎండ వేడిలో దేవస్థానానికి విచ్చేసిన భక్తులు మజ్జిగను స్వీకరించి దాహార్తిని తీర్చుకున్నారు. అవసర సమయంలో చల్లని పానీయం అందించడం ద్వారా గోనుగుంట పవన్‌కుమార్ చేసిన ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు అభినందించారు. దేవస్థానంలో భక్తుల రద్దీ మధ్య ఈ సేవా కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## నీటి సమస్యలపై దృష్టి.. చింతగుంపల్లిలో ప్రత్యేకాధికారి చొరువ



**సీఎస్‌పురం(కనిగిరి), ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

పెద్దచెర్లోపల్లి మండలం చింతగుంపల్లి గ్రామ పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారిగా మండల వ్యవసాయాధికారి హరికృష్ణను నియమించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామ పంచాయతీకార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ప్రధానంగా తాగునీటి సమస్యలపై దృష్టి సారించారు. గ్రామంలో ఎక్కడైనా తాగునీటి కొరత ఉన్నట్లయితే వెంటనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే పశువులకు నీటి సరఫరా, ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల పురోగతి వంటి అంశాలను సమీక్షించారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ప్రత్యేకాధికారి పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం ప్రత్యేకాధికారిణి గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలిరెడ్డి, రేషన్ డీలర్ మల్లికార్జున్‌రెడ్డి, యూనిట్ ఇన్‌చార్జి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యువనేత యాదాల సాయికిరణ్‌కు

## ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బైరెడ్డి, దారపనేని



**పామూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

కనిగిరి నియోజకవర్గ పామూరు మండల టీడీపీ యువనేత, పామూరు మేజర్ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ యాదాల సాయి కిరణ్‌కు శుక్రవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి ఘనంగా స్వామివారి దుశ్శాలువాతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ మాకు అత్యంత ప్రీతిపాత్రులైన కీ.శే దివంగత వైవి శేషారావు, పామూరు మండల క్రియాశీలక రాజకీయాలలో మకుటం లేని మహారాజుగా, కనిగిరి మాజీ శాసనసభ్యులు దివంగత ఇరిగినేని తిరుపతి నాయుడుకు ముఖ్య అనుచరులుగా ఉంటూ ఇరిగినేని ఆశీస్సులతో పామూరు మండల ఎంపీపీ, రెండు దఫాలు పామూరు సర్పంచ్ పదవులను అధిరోహించి మండల ప్రజల మన్ననలు పొందిన దివంగత వైవి శేషారావు కుమారుడు వైవీ సాయికిరణ్ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులను పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## ఏఐటీయూసీ జిల్లా కోశాధికారిగా పాలపర్తి మస్తాన్‌రావు ఎంపిక




**పామూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మార్కాపురం జిల్లా కనిగిరి పట్టణంలోని అంగరంగ వైభవంగా జరిగిన ఏఐటీయూసీ ప్రథమ మహాసభను బుధవారం నిర్వహించారు. నూతన ఏఐటీయూసీ కమిటీ ఎంపిక చేయడం జరిగింది. ఏఐటీయూసీ జిల్లా కోశాధికారిగా పామూరు పట్టణానికి చెందిన ఏఐటీయూసీ నాయకులు పాలపర్తి మస్తాన్‌రావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాలపర్తి మస్తాన్‌రావు మాట్లాడుతూ ఏఐటీయూసీ నాయకులకు, సీపీఐ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మితికాల వారి వివాహ వేడుకలో ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల



**హనుమంతునిపాడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గాయంవారిపల్లి గ్రామం మితికాల బాలరాజు - చిన్నమ్మిల కుమార్తె కావ్య వివాహ వేడుకలో కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో మాజీఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వెంకటరత్నం, ఇట్టే కృష్ణ, నాలి కొండలు, శ్యామల సాంబిరెడ్డి రెడ్డి, గొబ్బిళ్ళ శ్రీనివాస యాదవ్, కోడిపిల్ల ఆంజనేయులు, కేతిబోయిన వెంకట కాశయ్య, రామనబోయిన శ్రీనివాసులు, మేకల రాజు, గోగుల కోటేశ్వరరావు, మాదాల రవి, కృష్ణ చారి, బొమ్మనబోయిన కొండయ్య, మల్లెల వెలుగొండయ్య, బూతపాటి దేవయ్య, రాముడు, బాలస్వామి, బొమ్మనబోయిన మాలకొండయ్య, కేతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మల్లెల పవన్, సుధాచరణ్, వేసపోగు ఇమ్మానియేల్, చందు, సలోమాన్, రాప్తాటి నారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రై సైకిల్ అందజేత




**మార్టూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామవాస్తవ్యులు కల్లూరి రామాంజనేయులుకి బీజీఆర్ మైనింగ్ అండ్ ఇన్ఫ్రాలిమిటెడ్, రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు ఆర్థిక సహకారంతో ట్రై సైకిల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రకోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మద్దిమల కోటేశ్వరరావు, ఇసుక దర్శి గ్రామ పెద్దలు పలేపు రాంబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోచర్ల సచివాలయం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

### - 11 మందికి ఒకరే హాజరు - కలెక్టర్‌కి పిర్యాదు



**కందుకూరు ఏప్రిల్ 10,ప్రభాతవార్త**

గుడ్లూరు మండలంలో మోచర్ల గ్రామ సచివాలయాన్ని శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 11 మందికి గాను కేవలం ఒక్కరే ఉన్నారను. దీంతో ఆయన సిబ్బంది నిర్లక్ష్యంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మిగతా పదిమంది ఉదయాన్నే రిజిస్టర్‌లో సంతకాలు చేసి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే తనిఖీతో సిబ్బంది నిర్లక్ష్యం వెలుగు చూసింది. సచివాలయ ఉద్యోగులు విధులకు సక్రమంగా రావడం లేదని, తెట్టు గ్రామస్తులు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన సచివాలయానికి ఆకస్మికంగా వెళ్లారు. ఆ సమయంలో డిజిటల్ అసిస్టెంట్ ఒక్కరే ఉన్నారు. పదిమందిలో ముగ్గురు గుడ్లూరు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశానికి హాజరైనారు. మిగిలిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి మెమోలు ఇవ్వాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ విషయాన్ని కలెక్టర్ రాజాబాబుకు వివరించారు.

## సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు




**చిన్నగంజాం(చీరాల), ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

చిన్నగంజాం మండలం రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో సేంద్రియ పద్ధతిలో పండించినటువంటి పండుమిర్చిని కొనుగోలు చేయడం జరిగింది. ఈ పంటను సంతరావూరు గ్రామానికి సాయిని అమర్నాథ్ పండించడం జరిగింది. దీని యొక్క రేటు ఒక కేజీ రూ.120లు, దీని ద్వారా ఈ రోజుల్లో ఎక్కువగాకారం తోటి వాడేటువంటి వంట కాలు ఎక్కువ ఉన్నాయి. కాబట్టి పురుగు మందులు వాడటం ద్వారా రోగాలు వచ్చేటువంటి అవకాశం ఉంది. దాన్ని భారి నుండి కాపాడడానికి ఈ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. చిన్నగంజాం మండలంలో ఉన్నటువంటి వారు ఈ యొక్క కేంద్రీయ వ్యవసాయంతో పండించిన ఏ పంటలైన ఉందో అది ఎఫ్‌పీఓ ద్వారా కొనుగోలు చేయవచ్చని, కాబట్టిఅందరూ సేంద్రియ వ్యవసాయం వైపు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రంగస్వామి, శ్రీలక్ష్మీ, మాధవి పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేత



**చీరాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, బీజీఆర్ మైనింగ్ ఇన్ఫ్రాలిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనం నందు ముగ్గురు దివ్యాంగులకు మూడు ట్రై సైకిళ్లు శుక్రవారం ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి, సెక్రటరీ తిరుమలశెట్టి లక్ష్మీ ప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, మామిడాల శ్రీనివాసరావు, దోగుపర్తి వెంకట సురేష్, శివాంజనేయ ప్రసాద్, బాల వెంకటేశ్వరరావు, స్వామి, గుద్దంటి రమేష్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దులూరి



**చీరాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

కొత్తపేట సంపత్ నగర్ నందు నూతనంగా నిర్మించిన చీరాల ఆర్మాస్ రెస్టారెంట్‌ను ప్రారంభోత్సవం చేసిన చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, చీరాలనియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్



**చీరాల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య హాజరయ్యారు. ఎమ్మెల్యే కొండయ్య ప్రజల వద్ద నుండి స్వయంగా సమస్యల వినతుల అర్జీలను స్వీకరించారు. మొత్తం 31 అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణాల కోసం, ఇంటి స్థలాల కోసం 10, 17 పింఛన్లు, 5 పలు సమస్యలపై అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## పాలిసెట్ ఎంట్రెన్స్‌కు హాజరయ్యే

## విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ - సెయింట్ ఆన్స్



**వేటపాలెం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్‌కు హాజరవుతున్న విద్యార్థులకు శుక్రవారం ఉచిత స్టడీ మెటీరియల్‌ను అందజేసినట్లు కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. పాలిటెక్నిక్ చేరబోయే విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించబడుతున్న పాలిసెట్ 2026కు సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్‌కు హాజరైన ప్రతి విద్యార్థికి శిక్షణకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.జగదీష్ బాబు తెలియజేశారు. కళాశాలలోని అనుభవజ్ఞులైన అధ్యాపకులచే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్టుకు శిక్షణ, ఉచితంగా స్టడీ మెటీరియల్ ప్రతి విద్యార్థికి అందజేసినట్లు సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ కళాశాల, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రతి రోజు శిక్షణా తరగతులను నిర్వహించడమే కాకుండా పాలిసెట్-2026 తరహాలో నమూనా వ్రాత పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంకనూ శిక్షణా తరగతులకు హాజరవుటకు ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కావచ్చని తెలిపారు. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ టెస్టుకు శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు చీరాల , బాపట్ల, పరిసర ప్రాంతాల నుండి ఉచిత బస్సు సౌకర్యంను కల్పిస్తున్నట్లు ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జి ఎస్.అమర్‌నాథ్ బాబు తెలిపారు. ఈ ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కోచింగ్ నందు పాల్గొనుటకు ఆసక్తి గల విద్యార్థులు వివరాలకు 9505518288, 7207123457 నంబర్లను సంప్రదించాలన్నారు. పేరును రిజిస్టర్ చేసుకొని శిక్షణ తరగతులకు హాజరు కావాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సి.సుబ్బారావు, డైరక్టర్(అక్రిడిటేషన్స్) వనమా దొరనాగ సాయినాథ్, డైరక్టర్(అడ్మినిస్ట్రేషన్), అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో వైద్యాధికారిగా వెంకట శివకుమార్



**కురిచేడు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

కురిచేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రెండో వైద్యాధికారిగా డాక్టర్ జి.వెంకట శివకుమార్ శుక్రవారం నియమితులయ్యారు. గతంలో ఈ స్థానంలో ఉన్న డాక్టర్ సుస్మితా ఇన్ సర్వీస్ కోటాలో పీజీ కోర్సుకి వెళ్లడంతో ఆ స్థానంలో శివకుమార్ బాధ్యతలు చేపట్టారని డాక్టర్ రవితేజ కుమార్ తెలియజేశారు.

## పోషకాహారంతోనే చిన్నారులకు భవిష్యత్తు



**పుల్లలచెరువు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

గర్భధారణ సమయంలో తల్లి తీసుకునే పౌష్టికాహారం పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరమైన పెరుగుదలకు ఎంతగానో దోహదపడుతుందని పోషకాహారంతోనే చిన్నారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవీ బాయి అన్నారు. ఈ నెల 9 నుంచి 23వ తేదీ వరకు జరిగే పోషణ పక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం పుల్లలచెరువు మండలం తెల్లగట్ల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం సూపర్‌వైజర్ దేవిబాయి ప్రారంభించారు. అనంతరం పోషణ పక్వాడ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గర్భిణుల నుంచి రెండేళ్లలోపు చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, విద్య విషయాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి గర్భిణీ బాలింత, చిన్నారికి సరైన పోషకాహారం అందేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రాంత ప్రజలకు పోషకాహారంపై చైతన్యం కల్పించేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు వి.నాగలక్ష్మీ, సీహెచ్ లక్ష్మమ్మ, జి.సుజాత, అంగన్‌వాడీ ఆయాలు, ఆశావర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాని కుటుంబంలో

## సౌర విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### - ఏయంసి చైర్మన్ రమేష్



**సంతమాగులూరు, ఏఫ్రియల్ 10,ప్రభాతవార్త**

ప్రతి పేదవాని కుటుంబంలో సౌర విద్యుత్తు ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సంతమాగులూరు ఏఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ అన్నారు. గ్రామీణ పేదల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం సూర్యాఘర్ పథకం కింద మండలంలోని పాత మాగులూరు ఎస్సీ కాలనీలో శుక్రవారం ఉచిత సోలార్ యూనిట్లను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చేవూరి వాసు రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు చేవూరి వాసు రెడ్డి మాట్లాడుతూ పేదవారి ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా విద్యుత్ బిల్లుల భారం పూర్తిగా తగ్గించి విద్యుత్ స్వావలంబన సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాయకత్వంలో సుమారు 1200 కోట్ల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా పర్యావరణ రహిత విద్యుత్ ఉత్పత్తి పెరిగి కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు పేద కుటుంబాలకు నెలవారీ ఖర్చులు తగ్గి ఆర్థికంగా ఉపశమనం కలుగుతుందన్నారు , భవిష్యత్తులో నెట్ మీటరింగ్ ద్వారా ఆదాయం పొందే అవకాశాలు కూడా ఉన్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎనుబర్ల యల్లమంద, మాజీ ఎంపీపీ సన్నెబోయిన కొండలు, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు సన్నెబోయిన గురు యాదవ్ టిడిపి నాయకులు గడ్డం నాగిరెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు దుపాటి యేసోబు, టిడిపి రైతు నాయకుడు పసుపులేటి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ గుమ్మా జ్యోతి, గ్రామ నాయకులు జిర్రా రాజారావు, జిర్రా ముసలయ్య, తాజా మాజీ సర్పంచ్ జిర్రా విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మేదరమెట్లలో డబుల్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**కొరిసపాడు,ఏఫ్రియల్ 10,ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మేదరమెట్లలోని జడ్పీ హైస్కూల్ ఆవరణ నందు పురుషుల డబుల్స్ బ్యాడ్మింటన్ పోటీ జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు. నియోజకవర్గ స్థాయి గా జరుగునున్న ఈ పోటీలలో విజేతలకు వరుసగా మొదటి బహుమతిగా 10,116 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 7,116 రూపాయలు, తృతీయ బహుమతిగా 5,116 రూపాయలు, చతుర్ధ బహుమతిగా 3,116 రూపాయలు నగదు బహుమతి అందిస్తారన్నారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు ఎంట్రీ ఫీజుగా 200 రూపాయలను చెల్లించవలసి వస్తుందన్నారు. ఇతర వివరములకు మోషే సెల్ నెంబర్ 96188 35502, అనిల్ 630 514 6664 నంబర్లను సంపాదించాల్సిందిగా నిర్వాహకులు కోరారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గోశాలకు దాణా వితరణ



**అద్దంకి , ఏఫ్రియల్ 10, ప్రభాతవార్త**

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో, స్థానిక హరిహర గోశాలలోని గోవులకు దాణా నిమిత్తమై రోటరీ క్లబ్ సింగరకొండ సభ్యులు, సింగరకొండ దేవస్థానం చైర్మన్ మురళీ సుధాకర్ రావు మిత్రమండలి సహకారంతో 9వేల రూపాయలు గోశాల నిర్వాహకుడు గోనుగుంట సుబ్బారావుకి అందజేశారు. రోటరీ క్లబ్ ప్రతినెలా ఇదే విధంగా సహాయం చేస్తున్నదని, ఇతరులు కూడా సహాయం చేయాలని అధ్యక్షులు పూర్ణచంద్రరావుపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పూర్ణ చంద్రరావు, సెక్రటరీ అళహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, చుండూరి మురళీ సుధాకరరావు, ఊటుకూరి రామకోటేశ్వరరావు, పువ్వాడ రామకోటేశ్వరరావు, సంకాసుబ్రహ్మణ్యం(బాబు), నరసింహారావు, చప్పిడి వీరయ్య. పసుపులేటి ఆంజనేయులు, ఎర్రమోతు రమేష్ బాబు, కరి రామయ్య, గూడా లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికారతకు డిబిఆర్సి సేవలు ప్రశంసనీయం

### - ఆర్‌డిఒ ఎస్.జాన్సన్



**అద్దంకి ,ఏఫ్రియల్ 10,ప్రభాతవార్త**

దళితులు, గిరిజనులు, సమాజంలోని వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం డిబిఆర్సి చేస్తున్న కృషి ప్రశంసనీయమని అద్దంకి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. జాన్సన్ పేర్కొన్నారు. శుక్రవారం అద్దంకి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిబిఆర్సి వార్షిక నివేదిక ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో అనగారిన వర్గాలకు సామాజిక న్యాయం చేకూర్చకంలో డిబిఆర్ సి వంటి సంస్థలు కీలకపాత్ర పోషించుతున్నాయని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అందించేలా చూడాలని సూచించారు. అణగారిన వర్గాల అభివృద్ధికి సంస్థ చేపట్టే ప్రతి కార్యక్రమంలో తన వంతు సహాయ సహకారాలు, ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్సి జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఇండియన్ లేబర్ లైన్ ప్రతినిధి ఏ కిరణ్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో దద్దాల



**వెలిగండ్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

మండలంలోని మోటుపల్లి గ్రామం నాగం వెంకటయ్య, రమణమ్మల కుమార్తె నాగం పూజ వివాహ వేడుకల్లో కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డితో కలిసి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలో జిల్లా వైఎస్సార్ పార్టీ ఉపాధ్యక్షుడు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, వైఎస్సార్ పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్నం, ఎలికా నారాయణ, గాలి తిరుపతిరెడ్డి, గాలి వెంకటేశ్వర్లు, వెంకటరమణయ్య, పోల్లా సుబ్రహ్మణ్యం, అయ్యన్నకోట రంగయ్య, గొబ్బిళ్ళ శ్రీనివాస్ యాదవ్, తాతపూడి నాని, ముక్కు కృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గుంటక నారాయణరెడ్డి, నాగం వెంకటయ్య, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, గుమ్మా నాగార్జున, పొదిలి గురజాల ఎడ్ల సుబ్బారావు, నాగ వెంకట పిచ్చయ్య, ముక్కు నారాయణరెడ్డి, ముక్కు బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయొద్దు

### - సీడీపీవో సుధామారుతి



**కొనకనమిట్ల, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

చిన్నారుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయొద్దని పొదిలి ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో సుధామారుతి అన్నారు. శుక్రవారం మండలంలోని చౌటపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. 0నుండి 6 సంవత్సరాల చిన్నారులకు జంక్ ఫుడ్ ఆహార పదార్థాలు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 0 నుండి 2 సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి, స్కిన్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి అవగామన కల్పించారు. గర్భిణీలు బాలింతలు పిల్లల కోసం స్థానికంగా లభ్యమయ్యే పోషకాహారం వంటకాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత





**మార్టూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సుతో మార్టూరు గ్రామానికి చెందిన షేక్ మస్తాన్, షేక్ గౌస్ పాపకి అత్యవసర చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీద్వారా రూ.4లక్షలు మంజూరయ్యాయి. సంబందిత చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం మండల టీడీపీ నాయకులు వారి నివాసానికి వెళ్లి అందజేశారు. అదే విధంగా గంగవరం గ్రామానికి చెందిన బోడెంపూడి రాజ్యలక్ష్మీకి అత్యవసర చికిత్స కొరకు మంజూరైన రూ.2,04,260ల ఎల్ఓసీ చెక్కును కొణికి పీఏసీఎస్ చైర్మన్ బోడెంపూడి సుబ్బారావు, టీడీపీ నాయకులు అందజేశారు. అదే విధంగా కడవకుదురు గ్రామానికి చెందిన గడ్డం రమణకు అత్యవసర చికిత్స కొరకు మంజూరైన రూ.1,33,180ల చెక్కును బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ బాధితురాలికి ఆసుపత్రిలో అందజేశారు.

